క్లుప్తంగా

మహిళా పోలీసును పరామర్శించిన ఎమ్మెల్యే



సునీతను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ వద్ద గురువారం జరిగిన ఘర్షణలో బందోబస్తు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ సునీతకు తలకు గాయం కావడంతో చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి వైద్యశాలలో చికిత్స పొందుతున్న మహిళా కానిస్టేబుల్ సునీతను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

గేదెలను ఢీకొట్టిన ప్రైవేటు అంబులెన్స్

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ప్రైవేటు అంబులెన్స్ వాహనం గేదెలను ఢీకొట్టిన ఘటన గురువారం రాత్రి జరగ్గా శుక్రవారం వెలుగులోకి వచ్చింది. అందిన వివరాల మేరకు మండలంలోని పుట్టావారిపాలెం గ్రామ సమీపంలో రోడ్డు దాటుతున్న గేదెలను విజయవాడ నుంచి వినుకొండ వైపు వెళ్తున్న ప్రైవేటు అంబులెన్స్ వాహనం ఢీకొట్టటంతో ఒక గేదె అక్కడికక్కడే మృతి చెందగా, మరో గేదెకు తీవ్రగాయాలయ్యాయి. మృతి చెందిన గేదె విలువ రూ. 60 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సబ్సిడీపై డ్రిప్, స్ప్రింక్లర్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



మార్కెట్ యార్డు సిబ్బందికి ప్రశంస పత్రం ఇస్తున్న కృష్ణచైతన్య

● శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

అద్దంకి రూరల్: రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, స్ప్రింక్లర్ల మంజూరు పత్రాలను కృష్ణచైతన్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అద్దంకి నియోజకవర్గానికే ఎక్కువ సబ్సిడీపై రైతులకు యంత్ర పరికరాలు అందజేశారన్నారు. 50 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు, 55 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్లు అందించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 45 మంది రైతులకు రూ.46 లక్షల విలువైన పరికరాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈపరికరాలతో పండ్ల తోటలు, మిరప, కూరగాయ పంటలకు వినియోగించుకుని నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం అద్దంకి వ్యవసాయ మార్కెట్ యార్డులో 2022–23 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఫీజు లక్ష్యాన్ని రూ. 377.12 లక్షలు వసూలు చేసి జిల్లాలో ప్రథమస్థానంలో నిలిచిందని తెలిపారు. ఈసందర్భంగా అద్దంకి వ్యవసాయ మార్కెటింగ్ యార్డు కమిటీని అభినందించి ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంసీఎల్‌వీ ఫణి రావు, అద్దంకి మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేష్, సందిరెడ్డి రమేష్, కాకాని రాధకృష్ణమూర్తి, కౌన్సిలర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలు సర్వే పటిష్టంగా చేయాలి



కారంచేడు: బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ వెంకటరత్నం



ఇంకొల్లులో మాట్లాడుతున్న తహశీల్దార్ బ్రహ్మయ్య

కారంచేడు: ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు గ్రామల్లో ఓట్ల సవరణల్లో భాగంగా జరుగుతున్న ఇంటింటి సర్వే ఆయా ప్రాంతాల బీఎల్‌ఓలు పటిష్టంగా నిర్వహించాల్సి ఉందని తహశీల్దారు ఎస్ వెంకటరత్నం అన్నారు. శుక్రవారం ఆయన మండల రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఎల్‌ఓలకు దిశానిర్దేశం అందించారు. 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కలిగి ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా చైతన్యం కలిగి ఉండాలన్నారు. ఓటు హక్కును వారికి ఇష్టమైన చోట నమోదు చేయించుకొనే హక్కు వారికుంటుందన్నారు. తొలగింపులు, చేర్పులను వారి అనుమతితోనే జరగాలన్నారు. శని, ఆదివారాలు కూడా తప్పకుండా మీరు విధులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రమేష్ బాబు, లక్ష్మీనారాయణ, డీటీ సుశీల, ఏఎస్‌ఓ సురేష్‌కుమార్, అన్ని గ్రామాలకు చెందిన బీఎల్‌ఓలు పాల్గొన్నారు. కార్యక్రమంలో పర్చూరు ఏడీఏ ఎస్ మోహన్ రావు, ఏఓ సుధీర్‌బాబు, అన్ని గ్రామాల వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

ఇంకొల్లు (చినగంజాం): బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి ఓటు పరిశీలన చేయాలని తహశీల్దార్ పీ బ్రహ్మయ్య ఆదేశించారు. శుక్రవారం ఎస్ఎస్ఆర్ 2024, హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. బీఎల్‌ఓలు ఓటరు ఇంటింటి పరిశీలనను ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు.

శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించం

● గాయపడిన పోలీసు సిబ్బందికి ఎస్పీ జిందాల్ పరామర్శ

చీరాల: శాంతి, భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారిపైనైనా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. వేటపాలెం మండలం రామన్నపేటలో గురువారం జరిగిన ఇరు వర్గాల ఘర్షణలో గాయపడి చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న పోలీసు సిబ్బందిని శుక్రవారం ఎస్పీ పరామర్శించారు. వేటపాలెం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ చెన్నుపాటి సునీత, చీరాల ఒన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న తన్నీరు శ్రీనివాసరావులను పరామర్శించారు. సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై సూపరిండెంటెండ్ డాక్టర్ సుభాషిణిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి కావాల్సిన మెరుగైన వైద్యం అందించాలని ఎస్పీ సూచించారు. పోలీసు శాఖ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలన్నారు. అలానే వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15 వేలు అందించారు. సిబ్బంది ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీసు అధికారులకు సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి విచారణ జరుపుతామన్నారు. ఆయన వెంట జిల్లా ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, ఒన్‌టౌన్, టూటౌన్, రూరల్ సీఐలు మల్లికార్జున, కే సోమశేఖర్, ఎ.మల్లికార్జునరావు, పాల్గొన్నారు.



మహిళా కానిస్టేబుల్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పీ జిందాల్

రెండు మోటారు బైకులు ఢీ

మేదరమెట్ల: ఎదురెదురుగా రెండు మోటారు బైకులు ఢీకొట్టుకోవడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈఘటన తిమ్మనపాలెం జాతీయ రహదారి ఓల్డ్ పంజాబీ దాబా ఎదురుగా శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. బత్తిన అజయ్, నతానియల్ మోటారు బైకుపై యర్రబాలెం నుంచి మద్దిపాడు వెళ్లేందుకు రాంగ్‌రూట్‌లో వస్తున్నారు. అదే సమయంలో గ్రోత్‌సెంటర్‌లోని రవి లీలా గ్రానైట్‌లో పనిచేస్తున్న ఓ వ్యక్తి మోటారు బైకుపై వెళ్తున్నాడు. ఎదురెదురుగా వచ్చిన రెండు బైకులు ఢీకొన్నాయి. దీంతో ముగ్గురికి గాయాలు కాగా 108 వాహనంలో ఒంగోలు జీజీహెచ్‌కు తరలించినట్లు స్థానికులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యాచకురాలి మృతి

మార్టూరు: జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాచకురాలు మృతి చెందింది. పోలీసుల వివరాల మేరకు.. మార్టూరు నుంచి ఒంగోలు వైపు వెళ్లే రహదారిలో జొన్నతాళి సెంటర్లోని పెట్రోల్ బంకు ఎదురు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న యాచకురాలిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది ప్రమాదంలో మహిళ శరీరం ఛిద్రమై అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలు జొన్నతాళి సమీపంలో భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటుందని స్థానికుల సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గడప గడపలోనూ ఆనందం..



లబ్ధిదారులతో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

● శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సీఎం అయినప్పటి నుంచి సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రతి గడపలో ఆనందం వెల్లివిరుస్తోందని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఐదో రోజు శుక్రవారం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా అందించే సంక్షేమ పథకాల లబ్ధి గురించి లబ్ధిదారులకు వివరించి వారితో మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఏ పథకం అందాలన్నా దళారులు, అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. అందుకోసం డబ్బులు సైతం సమర్పించుకోవాల్సి వచ్చేదన్నారు. కాని జగన్ ప్రభుత్వంలో ఎవరికీ ఎలాంటి సిఫార్సులు కానీ డబ్బు ఖర్చుగానీ లేకుండా ఇంటి వద్దకే వలంటీర్ వచ్చి కావాల్సిన పత్రాలను తీసుకొని చేతికి పథకం సొమ్ము అందేలా చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి ముఖ్యమంత్రి ఎప్పటికీ ఆయనే ఉండాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారని చైతన్య సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, మాజీ సర్పంచ్ రావి శ్రీధర్, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

12 నామినేషన్ల తిరస్కరణ



ఆర్‌ఓ కాశీవిశ్వనాథ్

వేటపాలెం: రామన్నపేట పంచాయతీ పరిధిలోని 6 ,10 వార్డుల ఉపఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పరిశీలన పూర్తిచేసినట్లు ఆర్‌ఓ ఏ కాశీవిశ్వనాథ్ శుక్రవారం తెలిపారు. రెండు వార్డులకు మొత్తం 16 మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేసినట్లు తెలిపారు. వాటిలో 6వ వార్డుకు ఆరుగురు, 10వ వార్డుకు పది మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు తెలిపారు. నామినేషన్ పత్రాలను పరిశీలించగా 12 తిరస్కరణకు గురయ్యాయని చెప్పారు. ప్రస్తుతం 6 వార్డులో ఇద్దరు, 10 వార్డులో ఇద్దరు చొప్పున నామినేషన్‌లు అర్హత సాధించారన్నారు. ఈనెల 14వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణ చేసుకోవడానికి సమయం ఉందని తెలిపారు.

అద్దంకి రూరల్: మండలంలోని శంఖవరప్పాడు గ్రామ పంచాయతీ పరిధిలోని 8వ వార్డుకు నిర్వహించనున్న ఎన్నికలకు రెండు నామినేషన్లను ఆమోదించినట్లు అధికారులు శుక్రవారం తెలిపారు.

గోమాతకు సీమంతం



పూజలు చేస్తున్న మహిళలు

వేటపాలెం: సకల దేవతలు కొలువైన ఉన్న గోమాతకు భక్తులు సీమంతం నిర్వహించారు. దేశాయిపేట పంచాయతీ ఐటీఐ కాలేజీ సమీపంలో గల ఉమ్మడి శ్రీనివాసరావుకు చెందిన పెంపుడు గోవు జ్యోతికి సీమంతం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవు యజమానితో పాటు చుట్టు పక్కల మహిళలు గోవుకి పంసుపు, కుంకుమలతో అంలకరించి చీర, సారే బహూకరించి పూజలు చేశారు. గోవు సీమంతానికి వచ్చిన ముత్తయిదువులకు శ్రీనివాసరావు దంపతులు పసుపు, కుంకుమ తాంబూలాలతో సత్కారాలు చేశారు. చుట్టు పక్కల మహిళలకు అన్నదానం చేశారు.

సీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



మాట్లాడుతున్న శేషుకుమార్

అద్దంకి: వైద్యశాలలో రోగులకు వైద్యులు అందుబాటులో ఉండాలని డీసీహెచ్ఎస్ బాపట్ల అధికారి డాక్టర్ శేషుకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించి, రికార్డులు తనిఖీ చేశారు. రోగుల సంఖ్య, అందుతున్న సేవలు, తదితర విషయాల గురించి సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వాహిలా చౌదరిని అడిగి తెలుసుకున్నారు. సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌సీ వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



పంగులూరులో మాట్లాడుతున్న ఏవో సుబ్బారెడ్డి

బల్లికురవ/జే.పంగులూరు: ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏఎస్‌ఓ శివప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని పంగులూరు వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం పంట కోత ప్రయోగాల మీద వీఏఏలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పంట కోత ప్రయోగాల ఆధారంగా ఈ–క్రాప్, ఇన్సురెన్స్, పంట దిగుబడి అంచనా వేయవచ్చన్నారు. వీటి ప్రాముఖ్యత చాలా ఉందని, పంటకోత ప్రయోగాలు వ్యవసాయ అధికారులు చాలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవో సుబ్బారెడ్డి, హెచ్‌ఓ దీప్తి పాల్గొన్నారు.

☛ ఖరీఫ్‌లో రైతులు సాగుచేసిన పంటలను ఈ–పంట యాప్‌లో నమోదు చేయించుకోవాలని ఏవోఎస్‌వీపీ కుమారి కోరారు. శుక్రవారం బల్లికురవలో వ్యవసాయ సలహామండలిలో సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్‌పీ ప్రతిమ, వ్యవసాయ సలహామండలి చైర్మన్ డీ. రామాంజనేయులు పాల్గొని కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అంజేశారు.

బాల్య వివాహాలతో అనర్థాలు



మాట్లాడుతున్న సూపర్‌వైజర్లు

బల్లికురవ: బాలికలు జీవితంలో స్థిరపడేవరకు వివాహాలు చేసుకోవద్దని ఐసీడీఎస్ సంతమాగలూరు ప్రాజెక్ట్ సూపర్‌వైజర్‌లు సలోమి, విజయనిర్మల కోరారు. శుక్రవారం బాల్యల వివాహాల వల్ల జరిగే అనర్థాలపై కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలనకు గ్రామాల వారీగా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని, ఆడపిల్లకు 18 ఏళ్లు నిండనిదే వివాహం చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉన్నారని గుర్తుచేశారు. అంతేకాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని వారు కోరారు. కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్, అంగన్‌వాడీ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

14న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం చీరాల యూనిట్ 27వ వార్షికోత్సవాన్ని సోమవారం పట్టణంలోని పాపరాజుతోటలోని ఎస్‌జె రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు బత్తుల బ్రహ్మారెడ్డి శుక్రవారం తెలిపారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కె ఆల్ఫ్రెడ్ హాజరవుతారన్నారు. కార్యక్రమానికి సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నిత్యావసరాలు పంపిణీ



బియ్యం అందజేస్తున్న వాకర్స్ ప్రతినిధులు

చీరాల రూరల్: చీరాల వాకర్స్ అసోసియేషన్ కార్యదర్శి పోలుదాసు రామకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఎస్ఆర్అండ్‌విఎం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కోటయ్య అనాథాశ్రమానికి, చైతన్య మనోవికాస రీహాబిలిటేషన్ సెంటర్‌కు రెండు బియ్యం బస్తాలు అందజేశారు. ఈసందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల తోటవారిపాలేనికి చెందిన ఓ దివ్యాంగుడికి రూ. 20 వేలు అందజేశామన్నారు. అనంతరం వాకర్స్ ప్రతినిధులు రామకృష్ణను సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అమరా వీరాంజనేయులు, డాక్టర్ వరికూటి అమృతపాణి, వలివేటి మురళీ కృష్ణ, గుర్రం బదరి, ఇస్తర్ల సుభాషిణి, శీరాం రమేష్, చారుగుళ్ల ప్రసాద్, చింతా రమేష్ ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

40 మందిపై కేసులు నమోదు

వేటపాలెం: రామన్నపేట పంచాయతీ వార్డు ఉపఎన్నికల సందర్భంగా గురువారం జరిగిన ఘర్షణల్లో 40 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై జీ సురేష్ శుక్రవారం తెలిపారు. బండ్ల వెంక టేశ్వర్లు (బాబు) మార్పు గ్రెగోరి, చేవూరి మస్తానమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో పాటు, జరిగిన గొడవకు సంబధించి మరికొన్ని కేసులు నమోదు చేస్తామని చెప్పారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

చినగంజాం: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని పెదగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించినట్లు హెచ్ఎం ఎం దేవదత్తం తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు న్యాయ నిర్ణేతలుగా ఎస్ రమణమూర్తి. కే నాగరాజు, జీ హవీలా దేవి, ఎస్‌కే సుభాని బాషా, ఎం రవిచంద్ర, ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. గత రెండు రోజులుగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ఎం అనిల్ కుమార్, రికార్డ్ అసిస్టెంట్ కుమార్, పీ బ్రహ్మయ్య, బీ నాగేశ్వరరావు, ఏ వీరాచారి, బీ చెంచిరెడ్డి, ఎల్ శివప్రసాద్ తదితరులు పర్యవేక్షించినట్లు హెచ్ఎం తెలిపారు.

రికవరీ అధికారి కార్యాలయము - II, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్
ఆర్థిక సేవల శాఖ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము.

31-31-21, నారాయణ భవనం, సాయిబాబాల వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం - 530020
టెలి ఫోన్ నెం.: 0891-2957045 ఈ-మెయిల్: ro2.drtvpatnam@gmail.com

ముందస్తు అమ్మకం ప్రకటన మరియు ఈ-వేలం అమ్మకం ప్రకటన

(ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ షెడ్యూలులో రూల్ 52(2) క్రింద)

ఆర్.పి.నెం.62/2009 ఇన్ ఓ.ఏ.నెం.361/2003 మరియు ఆర్.పి.నెం.99/2012 ఇన్ ఓ.ఏ.నెం.155/2008

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఈ-ఆంధ్రా బ్యాంక్), ఎర్నాకులం శాఖ, కేరళ మరియు మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్ మరియు ఇతరుల మధ్య రికవరీ ఆఫ్ డెబ్ట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993 లోని సెక్షన్ 19(22) క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్, కేరళ మరియు లక్షద్వీప్ వారిచే **ఆర్.పి.నెం. 62/2009 ఇన్ ఓ.ఏ.నెం. 361/2003** మరియు **ఆర్.పి.నెం.99/2012 ఇన్ ఓ.ఏ నెం.155/2008లో** రికవరీ సర్టిఫికెట్ జారీ చేయబడినది మరియు నిర్వహణ కొరకు దిగువ సంతకందారుకు దానిని పంపడం జరిగినది.

2. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశవరచిన **రూ.1,32,21,227.37 పై.** (**అక్షరాల ఒక కోటి ముప్పై రెండు లక్షల ఇరవై ఒక వెయ్యి రెండు వందల ఇరవై ఏడు రూపాయల ముప్పై ఏడు పైసలు మాత్రమే**) మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెబ్టార్స్ నుండి రాబట్టుకొనుటకు **ఆర్.పి.నెం.62/2009లో** దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
   1. **మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్**, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్టనర్ జి.పద్మావతి. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.1
   2. **జి.పద్మావతి**, భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.2
   3. **జి.భాస్కర్ నారాయణ్**, తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.3
   4. **జి.చంద్ర కిరణ్**, తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.4
   5. **జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు**, తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.5
   6. **చేగు కనకమహాలక్ష్మి**, భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.6
3. ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ మరియు మూడవ షెడ్యూళ్ళ క్రింద రికవరీ సర్టిఫికెట్‌లో నిర్దేశవరచిన **రూ.1,08,74,282/-లు** (**అక్షరాల ఒక కోటి ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రెండు వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే**) మరియు వడ్డీ, వ్యయాలు వగైరా దిగువ తెలిపిన సర్టిఫికెట్ డెబ్టార్స్ నుండి రాబట్టుకొనుటకు **ఆర్.పి.నెం.99/2012లో** దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించినారు.
   1. **మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్**, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ పార్టనర్ జి.పద్మావతి. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.1
   2. **జి.పద్మావతి**, భర్త: జి.శ్రీనివాస్, మేనేజింగ్ పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.2
   3. **జి.భాస్కర్ నారాయణ్**, తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.3
   4. **జి.చంద్ర కిరణ్**, తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.4
   5. **జి.శ్రీనివాస్ @ శ్రీనివాసులు**, తండ్రి: జి.శ్రీనివాస్, పార్టనర్, మెస్సర్స్ యూనిక్యూ ఎంటర్‌ప్రైజెస్, 6/218, మన్నాత్ హౌస్, జయంతి రోడ్, మారాడు గ్రామం, కనయన్నూర్ తాలూక, యర్నాకులం జిల్లా-682304, కేరళ. ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.5
   6. **చేగు కనకమహాలక్ష్మి**, భర్త: రాజమన్నార్ (లేటు), 27-23-303, బందర్ రోడ్, విజయవాడ ... సర్టిఫికెట్ హోల్డర్ నెం.6
4. ఆర్.పి.నెం.62/2009లో బకాయి మొత్తం తేది.13.08.2004 నాటికి రూ.1,34,47,250.37 పై (తేది.13.08.2004 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు ఆర్.పి.నెం.99/2012లో బకాయి మొత్తం తేది.06.07.2023 నాటికి రూ.2,59,41,143.81 పై (తేది.06.07.2023 వరకు లెక్కించబడిన వడ్డీ) మరియు భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు రికవరీ ప్రొసీడింగ్స్‌లో జరిగే / చేయవలసిన ఖర్చులు.
5. కావున, సర్వీస్ ప్రొవైడర్ యొక్క https://www.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-ఆక్షన్ సేల్"ని స్వీకరించడం ద్వారా రికవరీ సర్టిఫికెట్ సంతృప్తికరంగా ఇక్కడ పేర్కొన్న సర్టిఫికెట్ రుణగ్రస్తుల షెడ్యూల్ ఆస్తుల విక్రయానికి దిగువ సంతకం ఆర్డర్ చేయబడింది. వేలం తేదీ, బిడ్ ఫారమ్‌ను సమర్పించడానికి చివరి తేదీ, రిజర్వు ధర, ధరావత్తు, బిడ్ పెంపు మొత్తం మరియు వేలం సమయం వివరాలు ప్రతి వస్తువు/ఆస్తి షెడ్యూల్‌పై ఇక్కడ పేర్కొనబడ్డాయి:

బిడ్స్ సమర్పించుటకు చివరి తేది: 12.09.2023 (సాయంత్రం 4.00 గంటలకు)
వేలం తేది: 14.09.2023

షెడ్యూల్ & ఐటమ్ నెం.	ఆస్తి విస్తీర్ణము	రిజర్వు ధర (రూపాయలలో)	ధరావత్తు (రూపాయలలో)	బిడ్ పెంపుదల మొత్తము	వేలము సమయము
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.1	ఎ.15.86 సెంట్లు వ్యవసాయ భూమి	1,20,00,000/-	12,00,000/-	1,00,000/-	ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు
షెడ్యూల్-ఎ లోని ఐటమ్ నెం.2	ఎ.3.15 సెంట్లు వ్యవసాయ భూమి	30,00,000/-	3,00,000/-	25,000/-	
షెడ్యూల్-బి	ఎ.10.43 సెంట్లు వ్యవసాయ భూమి	1,14,00,000/-	11,40,000/-	1,00,000/-	

*వేలం సమయం – ప్రతి ఒక్కటి 5 నిమిషాల ఆటో పొడిగింపు నిబంధనతో అంటే ఇ-వేలం ముగింపు సమయం ఒక్కొక్కటి 5 నిమిషాలు పొడిగించబడుతుంది, వేలం ముగిసే ముందు వేలం వేస్తే.

6. విక్రయంలో, సేవా ప్రదాత యొక్క https://www.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనడానికి ప్రజలను ఆహ్వానించారు. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్), సంప్రదింపు వ్యక్తి: శ్రీ ప్రవీణ్ కుమార్ థెవార్, సంప్రదింపు నంబర్. 97227 78828, ఇ-మెయిల్ ఐడి: praveen.thevarfiaauctiontiger.net లేదా kerala@auctiontiger.net.
7. ఇ-వేలం విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా పాల్గొనడానికి ఉద్దేశించిన పాల్గొనేవారు/బిడ్‌దారులకు సూచించబడింది మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను కూడా సంప్రదించవలసి ఉంటుంది. సహాయం, విధానం, ఇ-వేలం మొదలైన వాటి గురించి ఆన్‌లైన్ శిక్షణ, వారి బిడ్ ఫారమ్‌లను సమర్పించడం మరియు ఇ-వేలం విక్రయ ప్రక్రియలలో పాల్గొనడం.
8. ఉద్దేశించిన పాల్గొనేవారు ధరావత్తు మొత్తాన్ని RTGS/NEFT/Fundsల ద్వారా ఖాతా నెం.012511010000027 క్రెడిట్‌కి బదిలీ చేయాలి, ఖాతా పేరు: డిఆర్‌టి అధికారి, బ్యాంక్ & బ్రాంచ్: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రా బ్యాంక్), యూనియన్ **MSME** ఫస్ట్ బ్రాంచ్, యర్నాకులం, IFSC కోడ్: **UBIN0801259** మరియు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న చివరి తేదీలో లేదా అంతకు ముందు ఇఎండి, పాన్‌కార్డ్, చిరునామా & ఐడి ప్రూఫ్ యొక్క డిపాజిట్ రుజువుతో అవసరమైన వివరాలతో బిడ్ ఫారమ్‌లను ఆన్‌లైన్‌లో సమర్పించండి మరియు బిడ్ ఫారమ్ యొక్క హార్డ్ కాపీని కూడా పంపండి. **13.09.2023 సాయంత్రం 4.00** గంటలలోపు చేరుకోవడానికి దిగువ సంతకం చేసిన వారికి రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా పైన పేర్కొన్న పత్రాల స్వీయ-ధృవీకరించబడిన కాపీలతో పాటు పూరించండి. తపాలా జాప్యాలను పరిగణించబోవడం లేదు.
9. వేలంలో పాల్గొనాలనుకునేవారు శ్రీ అశోక్ వి నారాయణ్, చీఫ్ మేనేజర్, (సంప్రదించు నెం.9324372641 మరియు ల్యాండ్ లైన్: **0484-2376920**), ఈ-మెయిల్: ubin0801259Punionbankofindia.bank లేదా lawernakulameunionbankolindia.bank. రెండు ఆస్తులను తనిఖీ చేయడం, టైటిల్ డీడ్‌ల కాపీలు మరియు తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్‌లను పరిశీలించడం మరియు వేలం విక్రయం కింద ఉన్న ఆస్తి టైటిల్ గురించి సంతృప్తి చెందడం. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ ఆస్తిని మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను విజయవంతమైన బిడ్డర్‌కు అందజేస్తారు. ఎవరికి అనుకూలంగా అమ్మకానికి ఆమోదం లభిస్తుందో ఆ క్రింద సంతకం చేసినవారు ధృవీకరించబడతారు.

ఆస్తి వివరణ

షెడ్యూలు - ఎ : 2వ ప్రతివాది తనఖా చేసిన మరియు అమ్మకం దస్తావేజు నెం.4099, తేది.25-09-1964 ప్రకారం గల ఆస్తి.
ఐటమ్ నెం.1 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : అమ్మనబ్రోలు, గ్రామం : మోటుపల్లి, పట్టా నెం. : 257, సర్వే నెం.264, విస్తీర్ణం : ఎకరా 15., 86 సెంట్లు.
ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), అమ్మనబ్రోలు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, మోటుపల్లి గ్రామం లోని సర్వే నెం.264 మరియు పట్టా నెం.257 క్రింద గల 94 ఎకరము 69 సెంట్లులో 15 ఎకరములు మరియు 86 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.
ఐటమ్ నెం.2 : రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, గ్రామం : వేటపాం, పట్టా నెం. : 589, సర్వే నెం.243/1, విస్తీర్ణం : ఎకరా 3. 15 సెంట్లు.
ఆస్తి వివరణ : గుంటూరు జిల్లా (ప్రస్తుతము ప్రకాశం జిల్లాలోని), చీరాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, వేటపాలెం గ్రామం లోని సర్వే నెం.243/1 మరియు పట్టా నెం.589 క్రింద గల 3 ఎకరముల 15 సెంట్లు విస్తీర్ణం గల యావదాస్తి.
షెడ్యూలు-బి : 5వ ప్రతివాది తనఖా చేసిన మరియు పార్టీషన్ దస్తావేజు నెం.782/1953, తేది.04-09-1953 ప్రకారం గల ఆస్తి. రిజిస్ట్రేషన్ జిల్లా : గుంటూరు, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా : చీరాల, తాలూకా : బాపట్ల, గ్రామం : కొడవలిపాలెం.
సర్వే నెం.290/6 – విస్తీర్ణం : ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బి-విస్తీర్ణం : 0.23 సెంట్లు, సర్వే నెం.290/7-విస్తీర్ణం : ఎ.4.70 సెంట్లు, సర్వే నెం.512/1-విస్తీర్ణం : ఎ.4.30 సెంట్లు
ఆస్తి వివరణ : ఆం.ప్ర. లోని చీరాల తాలూకా లోని కొడవలిపాలెం లోని ఎ.10.43 సెంట్లు విస్తీర్ణం గల మెట్ట వ్యవసాయ భూమి. (సర్వే నెం.290/6 లోని ఎ.1.20 సెంట్లు, సర్వే నెం.290/1బిఎ.0.23 సెంట్లు, సర్వే నెం.290/7 లోని ఎ.4.70 సెంట్లు మరియు సర్వే నెం.512/1 లోని ఎ.4.30 సెంట్లు)
"బి" షెడ్యూలు లోని ఐటమ్ నెం.1 లో వివరించిన మదాన్, సాకర్‌పేట, సబ్ రిజిస్ట్రీ యొక్క పార్టీషన్ డీడ్ నెం. : 782/1953 ప్రకారం 5వ ప్రతివాది యజమాని గా ఉన్నారు.

01 ఆగష్టు, 2023న విశాఖపట్నం వద్ద ఈ ట్రిబ్యునల్ సీల్‌తో నాచే స్వయముగా ఇవ్వబడినది.

(జి.యస్.యస్.వి.యస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్ - 2, డెబ్ట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం